విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

ఘనంగా ఈస్టర్ వేడుకలు

విశాలాంధ్ర-లింగపాలెం: ఈస్టర్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు సిలువలో మృతి చెంది మూడో రోజున సజీవునిగా లేవటం మానవాళికి ఆదర్శనీయమని గురువులు బోధనలు చేశారు. సిఎస్ఐ, ఆర్.సి.యం, ఐసిఎం తదితర క్రైస్తవ చర్చిలలో ప్రార్థనలు జరిగాయి. ప్రార్థన అనంతరం సహా భక్తి భోజనాలు చేశారు.



లింగపాలెం: మండలంలోని ధర్మాజీగూడెం సిఎస్ఐ, బోగోలులో ఐసిఎం దేవాలయాలలో వైసీపీ చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు పార్లమెంటు అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. దేవుని పట్ల విధేయులుగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. వీరితోపాటు కార్మిక సంక్షేమ శాఖ వైస్ చైర్మన్ దయ్యాల నవీన్ బాబు, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్ స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తణుకు: ఏసుప్రభు చూపించిన శాంతి మార్గం సదా అనుసరణీయమని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం, జనసేన, బిజెపి, కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. ప్రభువు ఇచ్చిన మార్గాన్ని అనుసరిస్తూ జీవితాన్ని తీర్చిదిద్దుకుందామన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం తణుకు నియోజకవర్గంలోని అనేక చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ ప్రార్థనలకు అతిథిగా విచ్చేసిన ఆరిమిల్లి రాధాకృష్ణ ఆయా చర్చిల్లోని సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రార్థనల్లో పాలుపంచుకున్నారు. తణుకు నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. తణుకు నియోజకవర్గాన్ని మంచి మార్గంలో అభివృద్ధి చేసుకునేందుకు పునరంకితం కావాలని ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.

భీమవరం టౌన్: ప్రతి వ్యక్తి ఏసుక్రీస్తు చెప్పిన మార్గాల్లో శాంతి సమాధానంతో మెలగాలని నర్సాపురం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, అన్నారు. ఈస్టర్ పర్వదిన సందర్భంగా ఆదివారం ఆమె రెస్ట్ హౌస్ రోడ్లలో లూథరన్ చర్చి, సమాధుల తోటలో, జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు పాల్గొని ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఏసుక్రీస్తు తన జీవితంలో ఏ విధంగా తగ్గింపుతో మెలిగారో అదేవిధంగా ప్రతి ఒక్కరు మెలిగి జీవించాలని ఆమె ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ మేడిది జాన్సన్ ఆమె వెంట ఉన్నారు.

ఉంగుటూరు : గ్రామంలో ఆదివారం యెహోవా యీరే మినిస్ట్రీస్ వారు ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాస్టర్ చెల్లప్ప ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ డి చల్లప్ప మాట్లాడుతూ విశ్వాసులందరూ దేవుని పట్ల భక్తి కలిగి ఉండాలని దేవుని ప్రేమ అనేకులు క్రియా రూపంలో చూపించాలన్నారు. అనంతరం వచ్చిన విశ్వాసులు అందరికీ ఈస్టర్ విందు ఏర్పాటు చేశారు.

జీలుగుమిల్లి : ప్రపంచ క్రైస్తవ మానవాళి అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగల్లో ఒకటి ఈస్టర్ పండుగ ఈ వేడుకను ఆదివారం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్‌లో అత్యధికమైన విశ్వాసులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రి నిర్మల శాస్త్రి మాట్లాడుతూ యేసుక్రీస్తు మరణించి తిరిగి మూడో దినమున లేచారని మరణమును సైతము జయించిన విజయశాలి యే సుక్రీస్తు అని ఈ లోకంలోని విశ్వాసులు యేసయ్యను పరిపూర్ణమైన విశ్వాసంతో అనుసరిస్తే వారు మరణించినను మరల పరమందు నిత్య జీవంతో క్రీస్తుతో కూడా మహిమలో యుగయుగములు జీవించే ఉంటారని, ఈస్టర్ పండగ సందర్భంగా మరణించిన పితరులు బరగటి మోషే, రహేలమ్మ, సోదరుడు బరగటి దానియేలు, సోదరి మత్తె హెప్సిబా,సమాధుల వద్ద సంఘస్తులతో ప్రత్యేకమైనా ప్రార్థనలు చేశారు. వందలాదిమంది కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

భీమవరం: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, ప్రేమ, సేవా భావ గుణాలతో ఉండాలని భీమవరం అసెంబ్లీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆదివారం భీమవరం రూరల్ దేగాపురం అన్నయ్య చర్చ్ లో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో నర్సాపురం పార్లమెంటు బిజెపి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులపర్తి క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో సామరస్య స్ఫూర్తిని పెంపొందించుకుంటు క్రీస్తు ప్రభువు యొక్క పవిత్రమైన ఆలోచనలను స్మరించుకోవాలన్నారు. తొలుత చర్చి వ్యవస్థాపకులు అన్నయ్య గారు కూటమి అభ్యర్థులకు శుభాసిస్సులు అందచేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, నాయకులు గంట త్రిమూర్తులు, బిజెపి నాయకులు రాట్నాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవోదయానికి ఎంపికైన వరుణ్ శ్రీ గౌతమ్



విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామానికి చెందిన టేకి వరుణ్ శ్రీ గౌతమ్ నవోదయలో ఎంపిక య్యారు. వరుణ్ శ్రీ గౌతమ్ ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించనున్నారు. వరుణ్ శ్రీ గౌతమ్ నవోదయలో ఎంపిక కావడం పట్ల ఉంగుటూరు గ్రామ సర్పంచ్ బందారు సింధు మధుబాబు, పంచా యతీ కార్యదర్శి కాకర్ల వెంకట గిరిధర్, సచివా లయ కార్య దర్శి విజయ్, ఉప సర్పంచ్ పాతూరి జగదీష్, సిబ్బంది అభినందించారు.

రూ.95వేలు సీజ్

విశాలాంధ్ర, జీలుగుమిల్లి : వాహనాల తనిఖీలలో భాగంగా రూ.95 వేలు సీజ్ చేసినట్లు ఎస్ ఎస్ టి చెక్ పోస్టు ఈ ఈ పి వీఎస్ ప్రసాదు తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లిలో తహసిల్దార్ కార్యాలయం వద్ద పట్టుకున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రసీదులు లేకుండా హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం కి తీసుకు వెళు తున్న రూ. 95వేలు గుర్తించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. దీనిని ఏలూరు ఖజానా కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి సత్యనారాయణ సిబ్బంది వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గురుకులల్లో ప్రవేశానికి 5వరకు పొడిగింపు

విశాలాంధ్ర-టి నరసాపురం: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాల యాల్లో ప్రవేశానికి ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఆ పాఠశాలల ఏలూరు జిల్లా కన్వీనర్, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి ఎస్ బి శంకర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ గురు కుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 50 పాఠశాలలు,10 జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల,(సాధారణ, మైనారిటీ) మొత్తం 61 విద్యాలయాలు నడపబడు తున్నా యని ఆయన తెలిపారు. ఈ పాఠశాల, కళాశాలల్లో ఖాళీలు నింపుటకు ఏప్రిల్ 25వ తేదీన పాఠశాల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులు ఈ నెల5 లోపు ఆన్ లైన్‌లో http//:aprs.apcfss.in ద్వారా పాఠశాల విద్యార్థులు 100/-రూపాయిలు కళాశాల విద్యార్థులు 300/-రూపాయిలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

గృహ సారథి.. ప్రలోభాల వారధి...

- ఎన్నికల్లో అధికార పార్టీ ప్రత్యేక సైన్యం
- వాలంటీర్ల స్థానంలో రంగంలోకి



విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ఇన్నాళ్లు సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని అధికార పార్టీ నేతలు అతి విశ్వాసం చూపించారు. తీరా ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది నమ్మకం సడలిపోతోంది. దీంతో విజయం కోసం కొత్తదారులు వెతుకుతున్నారు. ప్రజాదానంతో గౌరవ వేతనం పొందుతున్న గ్రామ, వార్డు వాలంటీర్లను ఎప్పటికీ ఎన్నికల ప్రచారాల్లో వినియోగించుకుంటున్నారు. అది తప్పు అని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పినా చెవికెక్కించుకోవడం లేదు. విపక్షాల ఫిర్యాదుల మేరకు కొంతమంది వాలంటీర్లపై ఉన్నతాధికారులు వేటు వేయాల్సి వస్తోంది. దీంతో వైకాపా నేతలు వాలంటీర్ల స్థానంలో గృహ సారథులను రంగంలోకి దించుతున్నారు.

వాలంటీర్లకు సమాంతరం గృహసారథులు

వాలంటీర్లను ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా వాడుకునే విషయంలో ఆంక్షలు ఉంటాయని వైసీపీ నేతలు ముందుగానే గ్రహించారు. వారికి సమాంతరంగా 50ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులుగా అధికార పార్టీ కార్యకర్తలను నియమించుకున్నారు. వాలంటీర్ల దగ్గర ఓటర్లకు సంబంధించి ఏ సమాచారమైతే ఉందో గృహ సారథుల దగ్గర అదే సమాచారం ఉంది. దీంతో వాలంటీర్లు బహిరంగంగా తిరక్కపోయినా ఈ సారథులను ప్రలోభాలకు వారధులుగా అధికార పార్టీ నేతలు వినియోగించుకునేందుకు పావులు కదుపుతున్నారు. అయితే ఇప్పటికే కొన్ని చోట్ల లబ్ధిదారులకు గృహ సారథులను అనుసంధానం చేసేశారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటా పరిచయాలు చేయించారు. ఇటీవల గడపగడపకు సంక్షేమ పథకాల కరపత్రాలను వాలంటీర్లు వీరితోనే ఇంటింటా పంపిణీ చేయించారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లపై కొరడా ఝుళిపిస్తుండడంతో పాటు విధుల నుంచి తొలగిస్తుండడంతో చాలామంది వాలంటీర్లు ప్రచారాలకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో అధికార పార్టీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థులు సచివాలయ గృహ సారథులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దిశా దేశం చేస్తున్నారు. ప్రచార సమయంలో వీరిని వెంటబెట్టుకుని పథకాలపై ప్రచారం చేస్తూ ఓటు వేయాలని కోరుతున్నారు. సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండి సమాచారం అందిస్తున్నారు. మీకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరింది. జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. లేకపోతే మీ పథకాలు ఆగిపోతాయని ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగుతున్నారు.

యువత, మహిళలే టార్గెట్..

మహిళా ఓటర్లు పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. దీంతో గ్రామైక్య సంఘాల నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి వాళ్ళ ఓట్లు ఎలా రాబట్టుకోవాలా అని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పొదుపు సంఘాల లీడర్లు, వివోఏలు, ఆర్పీలకు చీరలు, కుక్కర్లు, నగదు తాయిలాలను అందించడం మొదలుపెట్టేశారు. మండలాల వారీగా వారికి కానుకలు అందించేందుకు గృహ సారథులకే బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అభ్యర్థుల తరఫున వారి కుటుంబ సభ్యులను మహిళా సంఘాల చెంతకు తీసుకువెళ్లి బొట్టు పెట్టి, పసుపు కుంకుమలతో పాటు కానుకలు అందిస్తున్నారు. యువ ఓటర్లను ఆకర్షించడానికి రాత్రివేళ విందు రాజకీయాలు నడుపుతున్నారు. యువ ఓటర్లకు క్రీడా సామాగ్రిని ఎరవేస్తున్నారు. పోలింగ్‌కు ఎక్కువ రోజులు ఉండడంతో రోజు ఎన్నికల ర్యాలీలు, ప్రచారాలకు యువతను గృహసారథులు, సచివాలయ కన్వీనర్లను స్థానిక నేతలు సిద్ధం చేస్తున్నారు.

యువతకు బంగారు భవిష్యత్ టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఉండి: యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించాలన్న, బంగారు భవిష్యత్తు కావాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు అన్నారు. ఉండి మండలం ఉండి తెదేపా కార్యాలయం వద్ద ఆదివారం పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో తెదేపాలోకి సుమారు 150 మంది జనసేన పార్టీలోకి 20 మంది చేరారు. వీరికి ఎమ్మెల్యే రామరాజు జనసేన ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన 5 సంవత్సరాల కాలంలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయలేదని యువతకు ఉపాధి లేదని యువతను మత్తు పదార్థాలు వైపు మళ్ళించిన ఘనత వైసిపికే దక్కిందని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ వైపు పారిశ్రామికవేత్తలు చూసేవారని ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చారని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని వారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చేందుకు ప్రతి యువత సైనికుల్లా పని చేయాలన్నారు. తెదేపాకి కంచుకోటైన ఉండి నియోజకవర్గంలో భారీ మెజార్టీ రావాలని దానికి అనుగుణంగా నాయకులతోపాటు యువత కూడా పనిచేయాలని కోరారు. ఉండి ఎమ్మెల్యేగా తనను గెలిపించి గ్రామాలలో ఏ సమస్య వచ్చిన నన్ను నిలదీసి అడిగే హక్కుని మీరు తీసుకోవచ్చన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయిందని రాష్ట్ర అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌గా ముదునూరి కృష్ణంరాజు ఉండి గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి చేశారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా గ్రామంలో గుప్పెడు మట్టి అయినా తీశారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిత్తిగ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, కాగిత బుజ్జి, మంతెన సాయిలచ్చిరాజు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, ముదునూరి కృష్ణంరాజు, కాగిత మహంకాళి, కిన్నెర వెంకన్న, మజ్జి కృష్ణ ప్రసాద్, చిన్నంశెట్టి హరినాయుడు, కర్రీ శ్రీనివాస్, పాలపర్తి బాలాజీ, ముదునూరి శ్రీహరి రాజు, ముదునూరి భాస్కరరాజు, గంధం బుజ్జి, కరిమెరక సత్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

క్రీస్తు శాంతి మార్గం స్ఫూర్తిదాయకం: కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, ప్రేమ, సేవా భావ గుణాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక అమీనాపేట రిజర్వ్ పోలీస్ లైన్స్‌లోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్‌లో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారి సతీమణి డా.మానస హాజరయ్యారు. షెరిఫ్ పాస్టర్ రెవ.డా.వర్ధనపు మిల్టన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కలెక్టర్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు దీవెనలు అందచేసారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరలకు కలెక్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన సమాజములో సామరస్య స్ఫూర్తిని పెంపొందించుకుంటు క్రీస్తు ప్రభువు పవిత్రమైన ఆలోచనలను స్మరించుకోవాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమ గుణం నేర్పే క్రీస్తు భోధనలు సర్వ మానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమములో అడిషనల్ పాస్టర్ రెవ.డానియల్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - గణపవరం: నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంవి సుభాష్ ఆధ్వర్యంలో ఆదివారం గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు పరిరక్షణలో పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని గణపవరం మండలంలోని గంజాయి కేసులలోని పాత నేరస్తులనందరిని పోలీస్ స్టేషన్ పిలిచి గంజాయి వలన కలిగే అనార్థాలను వివరించి సత్ప్రవర్తన కలిగి నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అల్లర్లకు తావీయకుండా వుండాలని తెలిపారు.

జయహో బీసీ జయప్రదం చేయండి: వరలక్ష్మి

విశాలాంధ్ర-చాట్రాయి: తుమ్మగూడెంలో జయహెూ బీసీ జయప్రదం చేయడానికి తెదేపా కార్యకర్తలతో కదిలి రావాలని టిడిపి చాట్రాయి మండల అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మీ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం చాట్రాయి మండల చీపురుగూడెం గ్రామంలో ఆమె మాట్లాడుతూ సోమవారం సాయంత్రం గం.5లకు చాట్రాయి మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలో జయహెూ బీసీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారధి హాజరై తున్నట్లు తెలిపారు. మండల అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

జిన్నూరులో వైభవంగా అమ్మ వారి జాతర

విశాలాంధ్ర. పోడూరు: మండలంలోని జిన్నూరులో సీతారామ కాలువ గట్టున వేంచేసియున్న మడుగు మహాలక్ష్మి అమ్మ వారి జాతర ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది. జిన్నూరు మట్టపర్రు ఉల్లంపర్రు, పెనుమదం గ్రామాల ప్రజలు భక్తులు మహిళలు విచ్చేసి అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అమ్మవారికి మొక్కుబడులు కానుకలు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద భారీ ఎత్తున జరిగిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి పాలకొల్లు ఏం డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు తదితర పెద్దలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు.

ఓటు వేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి: కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు గుర్తింపు కార్డు చూపించి తమ ఓటును వినియోగించుకోవాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫొటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎపిక్ జారీ చేయబడిన ఓటర్లు ఓటు వేసే ముందు గుర్తింపు కోసం తమ ఎపిక్‌ని పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నారు. ఎపిక్ లభ్యంగా లేని ఓటర్లు ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాలలో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని సూచించారు. ఆధార్ కార్డ్,జాబ్ కార్డ్, బ్యాంక్/ పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు,పైన పేర్కొన్న గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని సూచించారు. ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నాటికి సంబంధిత గుర్తింపు కార్డును సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

కొల్లేరు సరస్సు పరిరక్షణలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఎంతో విశిష్టత ఉన్న కొల్లేరు సరస్సును చేపల చెరువులుగా మార్చకుండా, సంప్రదాయక వ్యవసాయం చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకుంటు, కొల్లేరు సరస్సు పరిరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలని, ప్రజలు అటవీశాఖ కు సహకరించాలని డి.యఫ్.ఓ హిమ శైలజ కోరారు.కొల్లేరు అభయారణ్యం పరిధిలో 5వ కాంటూర్ లో చేపల చెరువులు ,ఆక్వా కల్చర్ చేయరాదని స్పష్టం చేశారు. రైతుల పట్టా భూములలో సాంప్రదాయక వ్యవసాయం చేసుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని అటవీ శాఖ అధికారులు చెప్తున్నప్పటికి, నిడమర్రు గ్రామంలో వ్యవసాయం కొరకు భూమిని బాగుచేస్తామని చెబుతూ, చేపల చెరువులకు అనుగుణంగా చేస్తున్న త్రవ్వకాలను అటవీశాఖ అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారన్నారు. జిల్లా యంత్రాంగం ,రెవిన్యూ, పోలీస్ వారి సహకారం తో అక్కడున్న ట్రాక్టర్లు ని బైటకి పంపివేసి, చెరువుల పనులను నిలిపివేయడం జరిగిందన్నారు. విశిష్టత కలిగిన సరస్సును కాపాడుకుంటూ పర్యవరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు.

ప్రతాప్ గెలుపునకు కృషి చేద్దాం: చిన్నం

విశాలాంధ్ర -నూజివీడు: నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు తో మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య సమావేశం అయ్యారు. గత రెండు రోజుల క్రితం వైకాపా తీర్థం వచ్చుకున్న రామకోటయ్య ఆదివారం ఎమ్మెల్యే ప్రతాప్ ప్రతాప్ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతాప్ రామకోటయ్య అనుచరులకు వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చిన్నం రామకోటయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతాప్ ఎప్పటికి గెలిచి ఉన్నారు అని లక్ష ఓట్ల మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.వర్గ పోరు లేకుండా అంతా ప్రతాప్ సారధ్యంలో పనిచేయాలని కోరారు. తాను సైతం ప్రతాప్ ఎటువంటి బాధ్యత అప్పగించిన పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

భీమవరం అభివృద్ధికి అండగా నిలవండి: గ్రంధి

విశాలాంధ్ర- భీమవరం టౌన్: భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అండగా నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, గ్రంధి శ్రీనివాస్ కిరాణా మర్చంట్స్ వర్తకులను కోరారు. స్థానిక కిరాణా మర్చంట్స్ భవనంలో ఆదివారం జరిగిన కిరాణా మర్చంట్స్ వర్తకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న తనకు రానున్న ఎన్నికలలో ప్రజలు అండగా ఉండాలని, నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి తనతో నడవాలని ఆయన కోరారు. ఐదేళ్ల కాలంలో భీమవరం పట్టణ రూపురేఖలను మార్చడం జరిగిందని, ముఖ్యంగా జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడడంతో జిల్లా కేంద్రాన్ని ఇతర నియోజకవర్గాలకు తీసుకెళ్లడానికి చాలామంది ప్రయత్నం చేశారని అన్నారు. అయితే మంత్రి పదవి కావాలా, జిల్లా కేంద్రం కావాలా అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడిగినప్పుడు తాను మంత్రి పదవి వద్దని, జిల్లా కేంద్రం కావాలని కోరడం జరిగిందన్నారు. భీమవరం జిల్లా కేంద్రం కావడం వల్ల వ్యాపార ,వాణిజ్య సముదాయాలు కార్పొరేట్ దిశగా ఎదుగుతాయని అన్నారు. ఇప్పటికే పట్టణంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించాయన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్పొరేట్ సంస్థలు భీమవరం పట్నం రానున్నాయని వెల్లడించారు. మరో ప్రక్క పట్టణంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ సమస్యలు లేకుండా అండర్ టన్నెల్స్‌ను కేంద్ర రైల్వే శాఖ సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు. మరోపక్క పట్టణంలో ప్రతి వార్డులో కూడా సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచామని, ముఖ్యంగా 2054 సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, తాను మరో సారి ఎమ్మెల్యే అయితే భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, కాబట్టి వ్యాపార వాణిజ్య వర్గాలు ఈ ఎన్నికలలో వైసీపీకి అండగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సభాపతి తదితరులు ఉన్నారు.

కొల్లేరుకు పూర్వ వైభవం తెస్తాం: కామినేని

విశాలాంధ్ర - కైకలూరు : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కొల్లేరు సరస్సుకు పూర్వ వైభవం తీసుకొస్తాం అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు, మండవల్లి మండలాల్లో వున్న కొల్లేటి గ్రామాల్లో ప్రజలతో స్థానిక సిఎస్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వడ్డీ సాధికారక భలే యేసు రాజు ఆధ్వక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కామినేని మాట్లాడుతూ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు కొల్లేరు సరస్సుకు పూర్వవైభవం, 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు తగ్గించేందుకు కృషి చేశానని ఇప్పుడు రానున్న ఎన్నికల్లో బిజెపి,తెలుగుదేశం,జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఢిల్లీ పెద్దలతో మాట్లాడి సంవత్సరంలోగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మన పిల్లలకు భవిష్యత్తు లేకుండా చేశాడన్నారు. ఇక మన నియోజకవర్గంలో కుటుంబ పాలన సాగుతుందని, పోలీసు రెవెన్యూ మట్టి మాఫియా మొత్తం వాళ్ల చేతుల్లోనే ఉందని అన్నారు. ఎవరైనా వాళ్ళకి వ్యతిరేకంగా పోస్టులు పెడితే పోలీస్ స్టేషన్లో పెట్టి కొట్టిస్తారన్నారు. సమస్యలు తీర్చలేక సమర్థత లేని ఎమ్మెల్యే మన నియోజకవర్గంలో ఉన్నాడు నేను నిజాయితీగా ఉన్నానని ప్రమాణం చేస్తానని మీరు చేసే దమ్ముందా అని కొల్లేరు కోసం కామినేని వచ్చాడు. మీరెవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ కొల్లేరులో ఉన్న ప్రతి ఒక్క సమస్యను అన్న శ్రీనివాస్ కలిసి పరిష్కారిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీ సాధికారిక అధ్యక్షులు బలే ఏసు రాజు, సైదు సత్యనారాయణ, పెద్ద ఎత్తున లంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్తు హామీ విస్మరించిన జగన్: సీపీఐ

విశాలాంధ్ర - కామవరపుకోట : ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలు గృహ అవస రాలకు అవసరమైన విద్యుత్తును ఉచితంగా ఇస్తామన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీను అమలుపరచపోగా వేల రూపాయల విద్యుత్ బిల్లు వస్తే అవి కట్టకపోతే విద్యుత్ సర్వీసులను తొలగిస్తామని విద్యుత్ అధికారులు హెచ్చరించడాని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. జగనన్న కాలనీలో గల దళితులకు ఒక్కో ఇంటికి 6000 నుండి 10000 వరకు బిల్లులు వచ్చాయని దళిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని విద్యుత్ అధికారులను మహిళలు ప్రశ్నిస్తే బిల్లును కట్టకపోతే సర్వీసులు తొలగిస్తామని అధికారులు తెలిపినట్లు వాపోయారు. ఎస్సీ మైనార్టీ మహిళలను చెప్పుకునే జగన్ రెడ్డి దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్లను మోసం చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని సీపీఐ నాయకులు హెచ్చరించారు.

పాటలు, రచయితల వర్క్ షాప్ జయప్రదం చేయండి: ప్రజానాట్యమండలి

విశాలాంధ్ర -భీమవరం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఏప్రిల్ 2, 3, 4వ తేదీల్లో డాక్టర్ చెలికాని రామారావు భవనంలో జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్రస్థాయి పాటలు రచయితల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కన్వీనర్ బల్ల దుర్గారావు కోరారు. ఆదివారం భీమవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో అధికార పార్టీలో ఉన్నటువంటి నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ మళ్లీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం వారు చేస్తున్న కుటీల ప్రయత్నాలను త్రిప్పి కొట్టడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ వామపక్ష పార్టీల అభ్యర్థులు గెలిపించుకోవడానికి ఈ శిబిరం జరుగుతున్నందున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రజానాట్యమండలి గాయకులు రచయితలు ఈ వర్క్ షాప్ లో పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

జాతీయ వినియోగదారుల న్యాయవాదిగా గన్న బత్తుల

విశాలాంధ్ర - నిడమర్రు: జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ జిల్లా న్యాయసలహాదారునిగా భీమవరంకు చెందిన లాయర్ గన్నాబత్తుల విజయ సత్యవతిని నియమించినట్లు ఆ కమీషన్ చైర్మన్ లింగపల్లి మణికంత తెలిపారు. ఆదివారం బువ్వనపల్లిలో ఈస్ట్ జోన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లాయర్ విజయకు నియామక పత్రాన్ని వైస్ చైర్మన్లు నోచర్ల శ్రీనివాసరావు, సంకు నాగశేషులు సత్కరించి అందించారు. ఈ కార్యక్రమంలో సంకు తాతాజీ, లక్ష్మీగణేశ్వరరావులు ఉన్నారు.

నూతన చర్చి ప్రారంభం

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం పెద్ద నింద్రకొలను గ్రామంలో నూతన సిబిసిఎన్సి చర్చ్ ఓపెనింగ్ సందర్భంగా ఈస్టర్ పండుగ పురస్కరించుకుని ఆదివారం పెదనింద్రకొలను గ్రామంలో చర్చి నూతనంగా రిబ్బన్ కట్ చేసి ముఖ్య అతిథులుగా కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కరటూరి హనీమాన్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన పాపుల కోసం క్రీస్తు సిలువపై మరణించి మన యొక్క పాపుల కొరకు మన పాపాల కొరకు ఆయన సిలువపై వేలాడుచు తిరిగి మూడవరోజు పునరుద్ధానుడై ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీపీ కలిదిండి సోమరాజు బుజ్జి గ్రామ సర్పంచ్ ముగ్గుల యాకబ్ వంగ రఘు అజయ్ చిట్టిబాబు కరటూరి బెసనన్ రావు సంఘ పెద్దలు పాల్గొన్నారు

కాన్సర్ పేషెంట్‌ను పరామర్శించిన మానవత

విశాలాంధ్ర-ఆచంట: మానవత మండల శాఖ అధ్వర్యంలో మార్చి నెలాఖరు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి విచ్చేసి నారు. కేన్సర్ పేషెంట్ అక్కిరెడ్డి దుర్గాప్రసాద్ కు మందుల ఖర్చు నిమిత్తం రూ.5వేలు మూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కె. శివన్నారాయణ, సతీశ్ కుమార్ ,జిల్లా డైరెక్టర్ కొల్లిపర వెంకన్నబాబు, డైరెక్టర్ విద్యా సాగర్, మండ ల చైర్మన్ ఎన్.అంజిబాబు, అత్మీయసేవాకమిటి చైర్మన్ కే.ఎస్.ఎస్ శర్మ, ఆత్మీయ సేవా కమిటీ మెంబర్ లీలా ప్రసాద్ , చిలుకూరి హరే రామ్, ఉపాధ్యక్షులు కే.ఎస్.ఎస్, కోశాధికారి నిమ్మకాయల గంగారావు, కార్యదర్శి బొక్కా రామకృష్ణ పాల్గొన్నారు.

చిన్నంపేటలో కాళ్ళ వాపులు, జ్వరాలు

హడలెత్తిపోతున్న ప్రజలు...

విశాలాంధ్ర చాట్రాయి: చిన్నంపేటలో కాళ్ళ వాపులతో జ్వరాలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో గత కొద్ది రోజులుగా ప్రజలకు జ్వరాల ఉధృతి పెరుగుతుందని పలువురు అంటున్నారు. వాపులు విపరీతంగా రావడం ఒళ్ళు నొప్పులు తీవ్రంగా ఉండడం వల్ల భయపడుతున్నారు. జ్వరంలో కాళ్లు వాడి వల్ల నీరు వస్తుందా లేకపోతే ఏదైనా కొత్త వ్యాధి సోకిందా అని కూడా ప్రజలు భయాందోళన గురవుతున్నారు.

మండలంలో ఈస్టర్ వేడుకలు

విశాలాంధ్ర-కాళ్ల : పునర్దాన ఆదివారం సందర్భంగా.. సెయిం ట్ పాల్ లూథరన్ దేవాలయం వేంపాడు, పెద అమిరంలో ఘనంగా కేరల్స్ చేస్తూ విధుల్లో తిరుగుతూ, అనంతరం లూథరన్ దేవాలయం సమాధుల తోటలో పాటలతోనూ ప్రార్ధనలు నిర్వహిస్తూ సంఘస్తులు,పెద్దలు, విశ్వాసులు పిల్లలు, యూత్ అందరూ పాల్గొని తమ పూర్వీకుల సమాధుల దగ్గర వాళ్లు వాళ్ల పిత్రులను స్మరించుకుంటూ దేవుని ఘనపరిచారు. సెయింట్ ఫాల్ లూథర్ రన్ దేవాలయం పాస్టర్ జి ప్రకాష్, సి ఆర్ పి పీటర్, ఆర్డినరీ డెలికేట్ జి నతనీయులు,పిసిసి ఎల్సిసి అండ్ ట్రెజరర్ సంఘస్తులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు.

నన్ను గెలిపించండి అభివృద్ధి చేస్తా: నాయకర్

విశాలాంధ్ర-నరసాపురం: నన్ను నరసాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కూటమి ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ అన్నారు. మండలంలోని ఎల్బీచర్ల గ్రామంలో ఆదివారం నరసాపురం తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో అభివృద్ధి ఏమీ లేదన్నారు. యువతకు ఉద్యోగాలు లేక చదువులు పూర్తయిన తర్వాత పొట్ట చేత పెట్టుకొని ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు. చంద్రబాబుకు తెలుగు రాష్ట్రాల్లో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు.ఎన్నికలో అవకాశం కల్పించండి మీకు అండగా ఉండి, మంచి పరిపాలన ఇస్తామన్నారు. నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, కటకంశెట్టి సంజీవరావు, సుధాకర్, కంచర్ల ఫణికర్, కంచర పృధ్వి ,తోట చిన్న, కటకంశెట్టి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: అయ్యప్పరాజుగూడెంలో విద్యుత్ షాక్ గురై బి లక్ష్మీనారాయణ (52) మృతి చెందాడు. కలరాయన గూడెంనకు చెందిన మృతుడు ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. అయ్యప్పరాజుగూడెం లో శనివారం ఒక ఇంట్లో పని చేస్తూ ఉండగా షార్ట్ సర్క్యూట్ వల్ల అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ సంఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై దర్యాప్తు సాగుతుంది.

'ఈస్టర్' శుభాకాంక్షలు తెల్పిన చింతమనేని

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరులోని శుద్దీకరణ మాత దేవాలయంలో జరిగిన "క్రీస్తు పునరుత్థాన మహోత్సవంలో పాల్గొన్న కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆలయంలోని శుద్దీకరణ మాత విగ్రహానికి పూలమాల వేసిన ఆలయ విచారణ గురువు ఫాదర్ అమ్మన్ రాజుకి పుష్పగుచ్ఛం అందించి అందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు ఫాదర్ అమ్మన్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చింతమనేని ప్రభాకర్ కు దీవెనలు అందచేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జీ గారపాటి కొండయ్య చౌదరి, సర్పంచ్ తోట ఏసమ్మ, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు ఎలీషా, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబొయిన మహేష్ యాదవ్, టిడిపి నాయకులు బొడ్డేటి మోహన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - ఉంగుటూరు : జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం ఉంగుటూరు నియోజకవర్గం కూటమి ఆసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మ రాజు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనే యులు, బీజేపీ నియోజకవర్గం ఆసెంబ్లీ కన్వీనర్ శరణాల మాలతీ రాణి ఆధ్వర్యంలో మూడు పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మరాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి వల్ల మోసపోయినటువంటి రాష్ట్ర ప్రజలకు జగన్ రెడ్డి అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను అర్థమయ్యేలా వివరించాలని కోరారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే, వ్యాపారస్థుల వ్యాపారాలు బాగుండాలంటే, వ్యవసాయదారుల వ్యవసాయం బాగుండాలంటే ఖచ్చితంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిందే అని అన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కష్టకాలంలో ఉందని మంచి రోజులు రావాలంటే రాష్ట్రానికి నరేంద్ర మోదీ సహకారం, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరం అని తెలిపారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ సైకిల్ గుర్తుకు ఆసెంబ్లీకి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని స్థాపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. ప్రతి కార్యకర్త రాబోయే 42 రోజులు ప్రజలను కూటమి పార్టీలకు ఓటు వేసే విధంగా ప్రేరేపితం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన - టీడీపీ - బీజేపీ శ్రేణులు జిల్లా కమిటీ సభ్యులు, నాలుగు మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు,జనసైనికులు,వీర మహిళలు, తెలుగు మహిళలు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్ లక్ష్యంగా జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావర ణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. ఆదివారం, స్థానిక వృద్ధాశ్రమంలో (ప్రేమాలయం) స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఓటుహక్కు వినియోగంపై వృద్ధులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో 92 శాతం ఓటింగ్ జరిగే విధంగా స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు.అన్ని వర్గాల ఓటర్లకు అవగాహన కలిగించేందుకు జనసామర్థ్యం కలిగిన ప్రాంతాలను ఎంపిక చేసుకొని ఓటర్లతో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో గత 40 రోజుల నుంచి 1757 పైగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వాల నుంచి వివిధ సేవలు హక్కుగా ఎలా కోరుకుంటామో అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా పిర్యాదులు వుంటే సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే అవకాశం కల్పించబడిందన్నారు.సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్ మెసేజ్, ఫోటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చన్నారు. జిల్లాలో సజావుగా ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటినా వృద్ధ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం భారత ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, ప్రేమాలయం అధినేత వెంకటేష్ గురూజీ, ఏలూరు తహశీల్దారు ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి: ప్రభాకర్

విశాలాంధ్ర-పెదవేగి: వైసీపీ అరాచక పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి వైపు నడిపే సమర్థుడైన డ్రైవర్ చంద్రబాబు అని దెందులూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాల యంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లా డుతూ శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారని, ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ ని తాను అని చెప్పారని, అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిం దని, అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో జట్ స్పీడ్ తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని, మన అందరి కోసం దార్శనికుడుగా చంద్రబాబు ఉన్నారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారని, యువత చంద్రబాబుతో కలిసి రావాలని, భవిష్యత్ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని, సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి చంద్రబాబే డ్రైవర్ అని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్ అని, మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శర వేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబుదని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-పాలకోడేరు: క్రీస్తు బోధనలు అనుసరణీయమని గరగపర్రు ప్యారిష్ పాస్టర్ రెవరెండ్ వై జయరాజు ప్రబోధించారు. క్రీస్తు పునరుద్దాన దినమైన ఆదివారము క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మోగల్లు, పాలకోడేరు కోరుకొల్లు, మైప,గొల్లలకోడేరు, వేండ్ర, శృంగ వృక్షం, పెన్నాడ, గొరగనమూడి, విస్సాకోడేరు, కుముదవల్లి తదితర గ్రామాల్లోఉన్న లూథరన్, ఆర్ సి ఎం తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు ఆరాధన, గీతాలాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యారిష్ పాస్టర్ వై జయరాజు ప్రసంగిస్తూ పాపులను రక్షించడానికి క్రీస్తు ఈ లోకానికి వచ్చి శ్రమపడి సిలువ వేయబడి చనిపోయి మూడవ దినమున లేచినని అన్నారు. దీనినే ఈస్టర్ పండుగని క్రైస్తవ సోదరులు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రసంగీకులు చిల్లా విక్టర్ బాబు దైవ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం 3 వేల మందికి పలు రకాల వంటకాలతో ప్రేమ విందుఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచి చనిపోయిన పితరుల సమాధుల తోటలకు వెళ్లి పళ్ళు పలహారాలు అర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఇవాంజెలిస్ట్ గోపే సాల్మన్ రాజు, విశ్రాంత ఎస్సై బలే జోసెఫ్ రాజు,చిల్లా ప్రసాదరావు, చిల్లా విక్టర్ బాబు, ఎంపీటీసీ కాటూరి శాంతకుమారి, వార్డు మెంబర్లు సైదు శివలింగేశ్వర, బలే చిట్టిబాబు, సంఘ పెద్దలు చిల్లా రత్నరాజు, మైలాబత్తుల, గోడి భూషణం, కేదాసి చిట్టిబాబు,గుర్రం దేవిడ్, పీసీసీ కోనలపల్లి నాని, చిగురుపాటి మాణిక్యాలరావు విశ్వాసులు సంఘస్తులు స్త్రీల సమాజం యూత్ సభ్యులు సండే స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

368 అభ్యర్థనలకు అనుమతులు జారీ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ,ఎన్ కోర్ ద్వారా అందిన అభ్యర్థనలలో ఇంతవరకూ 368 అనుమతులు ఇవ్వటం జరిగినదని జిల్లా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ఏలూరు కలక్టరేట్ లో జిల్లా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామ న్నారు. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదుపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యములో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటూన్నమన్నారు. ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా 601 అభ్యర్థనలు రాగ వాటిలో ఇంతవరకూ 368 అనుమతులు జారీ చేయగా మరో 30 పరిశీలనలో ఉన్నాయన్నారు. సరైన రీతిలో దరఖాస్తు చేయబడని 203 తిరస్కరించబడ్డాయన్నారు. సి-విజిల్ ద్వారా 181 ఫిర్యాదులు అందగా వాటిలో 95 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.మరో 86 ఎన్నికలకు సంబంధం లేని ఫిర్యాదులు తిరస్కరించబడ్డాయన్నారు. మీడియాలో ఎన్నికల ఉల్లంఘనలకు వచ్చిన 68 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. యఫ్.యస్.టి, యస్.యస్.టి, పోలిస్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా చేబట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.81.76 లక్షల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు. నిరంతర నిఘాలో భాగముగా 45 యఫ్.యస్.టి, రాష్ట్ర సరిహద్దుల వద్ద 10 యస్.యస్.టి, జిల్లాలో మిగిలిన ప్రాంతములో 28 యస్.యస్.టి, 24 వీడియో సర్వేలేన్స్ బృందాలు పనిచేస్తున్నయన్నారు. ఈ బృందాల పని తీరును పరిశీలించేందుకు సంబంధిత వాహనములకు జి.పి.యస్ సిస్టం ఏర్పాటు అయినదన్నారు, వీటి కదలికలను కలక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించటం జరుతుందన్నారు.

ఎస్సీ వర్గీకరణకు జగన్ తూట్లు

విశాలాంధ్ర -భీమవరం: ఎస్సీ వర్గీకరణ కు జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డు తగిలి అన్యాయం చేసిందని, తమ న్యాయమైన కోర్కెల సాధనకై మార్చి 30న తలపెట్టిన ఛలో గుంటూరు ను అడ్డుకోవడం దారుణమని తమకు న్యాయం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెపుతామని జిల్లా ఎం.ఆర్.పి.ఎస్, ఎం.పి.ఎస్ నాయకులు హెచ్చరించారు. ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భీమవరంలో నాయకులు ఆందోళన నిర్వహించి మీడియా వద్ద తమ ఆక్రోశం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై విచారిస్తున్న గౌరవ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమకు న్యాయం చేస్తారన్న నమ్మకం ఏర్పడిందని, ఈ కేసు విషయంలో కనీసం న్యాయవాదిని రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడం అన్యాయమని విమర్శించారు. అప్పట్లో చంద్రబాబు హయంలో ఎస్సీ వర్గీకరణ కొంత కాలం అమలు జరిగిందని కోర్టులో వాజ్యాలు పడటంతో వర్గీకరణ పెండింగులో పడిందని నాయకులు గుర్తు చేశారు. అప్పట్లో రాజశేఖరరెడ్డి వర్గీకరణ పై అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లడమేగాకుండా ఉషామెహతా కమిటీని వేసి సానుకూలత చూపారని, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, మరలా చంద్రబాబు హయంలో వర్గీకరణకు సానుకూల వాతావరణం ఏర్పడిందని నాయకులు వివరించారు. వర్గీకరణ చేస్తానని జగన్ తన పాద యాత్రలో నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేశారని ఇప్పుడు తమను నోరు విప్పనివ్వడంలేదని నాయకులు దుయ్యబట్టారు. తమ కోర్కెలు వివరించి న్యాయం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ జగన్ ను కలవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం దారుణమని నాయకులు విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లు సాదించుకోడాని సభలు, సమావేశాలు పెట్టుకోనీయడంలేదని, కేసులు పెడ్తున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 29 అసెంబ్లీ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్లు ఉండగా వైసిపి కేవలం తమకు తొమ్మిది సీట్లు కేటాయించడం దారుణమని విమర్శించారు. జగన్ తమకు చేసిన అన్యాయం పై నర్సాపురం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటింటా వివరిస్తామని నాయకులు తెలిపారు. ప్రధాని మోడీ తమకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం సంతోషమని వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కు తమ మద్దతిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు బాలం వెంకటేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చినబాబు, రాష్ట్ర నాయకులు బోకూరి విజయ రాజు, జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్నరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుచెట్టు ఝాన్సీ లక్ష్మి, గాలింకి ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువల్లో పూడికలు ఎప్పుడు తీస్తారు?

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లాలో దీర్ఘకాలికంగా మురుగు కాలువలలో పూడిపోయిన పూడిక తీస్తారా అని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మురుగు కాలువలో పూడిక తీయించకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటలు మునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన పంట నీటి పాలు కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అనేక మురుగు కాలువల్లో పూడిక తీయించి దాదాపు 15 సంవత్సరాలు దాటిందని పేర్కొన్నారు. తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలునీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అకాల వర్షాలకు నారుమళ్ళు మునిగిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు అలాగే మిచాంగ్ తుఫాన్ వల్ల చేతికి వచ్చిన పంట నీట మునిగి మొక్కలు రావటంతో గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడిన సంగతిని సైతం వెల్లడించారు. ఈ నేపద్యంలో మురుగు కాలువల్లో యంత్రాలు ఉపయోగించి పూడిక తీయించాలని డిమాండ్ చేశారు. మురుగు కాలువలలో పూడిక పూడిక తీయించాలని స్పందనలో రైతులు అర్జీలు దాఖలు చేశారని తెలిపారు.

ప్రజా సంక్షేమం టీడీపీతోనే: శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం : ప్రజలకు అన్ని విధాల సంక్షేమం చూపించేది... రక్షించేది తెలుగుదేశం పార్టీ అయితే ప్రజలను ఎలా ఇబ్బందులకు గురి చేయాలి, పన్నుల రూపంలో వారి సంపదను ఎలా భక్షించాలో చూసేది వైఎస్సార్‌సీపీ అని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 29వ డివిజన్‌లో రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు ఆధ్వర్యంలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఇంటింటి ప్రచారం జరిగింది. బీజేపీ నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనకు, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరికి ఓట్లు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లు గడ్డు రోజులు గడిచాయన్నారు. ఏం కోనేట్టు... తినేట్టు లేదన్నారు. ఉత్సాహంగా జరుపుకోవాల్సిన పండుగలను పెరిగిన ధరల కారణంగా తూతూ మంత్రంగా జరుపుకోవాల్సి వచ్చింది. ఇక రాజమండ్రిలో ఎంపీ భరత్ రామ్ ప్రజా ధనంతో సోకులు చేశాడని మండిపడ్డారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు ప్రజా ప్రతినిధులుగా అవసరమా అని ప్రశ్నించారు. తన సొంత నెంబర్ 25% కమీషన్ కోసం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ఎలాంటి చర్చలు, ప్రణాళికలు లేకుండా భరత్ రామ్ స్వార్థం కోసం చేపట్టిన పనుల కారణంగా ఇప్పుడు ఇబ్బంది పడుతున్నది మనమేని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు, ప్రజా ప్రతినిధిగా పనికి రారన్నారు. త్వరలో జరగునన్న ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు.

టీడీపీలో చేరిన స్థానికులు

29వ డివిజన్‌లో ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించగా తెలుగుదేశం పార్టీ విధానాలకు, ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన స్థానికులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కడియాల శ్యామ్ కుమార్, కడియాల శ్రీనివాస్ అనే ఇద్దరు స్థానికంగా బలమైన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఆదిరెడ్డి శ్రీనివాస్, మజ్జి రాంబాబు పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు రుంకాని విజయ్, అట్టాడ రవి, బోను ఈశ్వరి, కర్రి సతీష్, రాష్ట్ర, రాజమండ్రి పార్లమెంట్, నగర కమిటీ, వివిధ కమిటీల నాయకులు, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్‌లపై ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు

విశాలాంధ్ర -నూజివీడు: కుమారుడి కాంట్రాక్టుల కోసం ఎమ్మెల్యే ప్రతాప్ సీఎం ని కలిసిన సంద ర్భాలలో నూజివీడు నియో జకవర్గంలోని ఏ ఒక్క సమస్యను ప్రస్తావించ లేదని,ఈ 15 సంవత్స రాలలో నూజివీడు నియో జకవర్గ సమస్యలు పూర్తి స్థాయిలో సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండేదని నూజివీడు టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి, ఎమ్మెల్యే శ్రీ కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పట్టణంలోని 10, 11, 12 వార్డులలో మన ఇంటికి మనసారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు అభివృద్ధి ఈ ఎమ్మెల్యే అప్పారావు అధికారంలో ఉన్న కాలంలో 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయింది అన్నారు. సమస్యలపై ప్రశ్నించగలిగే పరిస్థితి ఎమ్మెల్యే గారికి ఉంటే నూజివీడులో రహదారుల విస్తరణ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తోపాటు పేదలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు వంటి కార్యక్రమాలు ఎప్పుడో పూర్తయ్యేవి అన్నారు. పెనమలూరులోను అనేకమంది పేదలు చెరువు భూములో ఇల్లు కట్టుకున్నారని సంబంధిత భూములకు పట్టాలు ఇప్పించాను అన్నారు. మరి ఇక్కడ ఆ పని స్థానిక శాసనసభ్యులు ఎందుకు నెరవేర్చలేకపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతతో అభివృద్ధి పనులను మంజూరు చేయలేదు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుంది ఎంపీ ద్వారా నిధులను అడిగి తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు కదా ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో అనే సమాచారాన్ని వేగుల ద్వారా తెలుసుకునే ఎమ్మెల్యే సమస్యలపై ఎందుకు చర్యలు చేపట్ట లేకపోతున్నారన్నారు. ఇక ఎమ్మెల్యే కుమారుడు కి కంప్యూటర్ రికార్డులు తారుమారు చేయడం రాత్రికి రాత్రే భూమి రికార్డులు మార్చడం లో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై ఉంటే బాగుండేది అన్నారు. ఎమ్మెల్యే పదవి దొరగారు భావించినట్లు అలంకార ప్రాయం కాకూడదని ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ సేవ చేసే ప్రజా జీవితం అవ్వాలని కొలుసు ప్రార్ధసారథి అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత దివానాల్లో ఏసీల్లో కూర్చునే వ్యక్తిని కాదని నియోజకవర్గ అభి వృద్ధికి పెద్ద పాలేరుల కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం: కొల్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : గత ప్రభుత్వం ఆర్యవైశ్యులకు చేసింది ఏమీ లేదని తాను వారికి పూర్తిగా అండగా ఉంటానని మచిలీపట్నం జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య ప్రముఖులు, పెద్దలు, పూజ్యులైన శ్రీ గుడివాడ వెంకట గున్నయ్య శెట్టి గారి కాళ్లు మొక్కి ఆశీస్సులు పొందిన మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర. స్థానిక బృందావనపుర కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ సోమయాజీ వైశ్య సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కొల్లు రవీంద్ర,మాజీ ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మరియు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వైశ్య సమాజానికి ఇప్పటి వరకు విశేష సేవలు అందించిన గున్నయ్యశెట్టిని కొల్లు రవీంద్ర ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు.

దాహం నివారణకు మట్టి కుండలే శ్రేష్టం

విశాలాంధ్ర-దేవరపల్లి: వేసవిలో దాహార్తి తీర్చడానికి పేదోడి ఫ్రిడ్జ్ మట్టి కుండలే అనాదిగా వేసవిలో దాహం తీర్చుకోవటానికి మట్టి కుండలే శ్రేష్టం వేసవి వచ్చిందంటే ప్రతి ఒక్కరూ దాహం తీర్చుకోవటానికి చల్లటి నీళ్ల కోసం ఎగబడతారు ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంలో నల్ల మట్టి కుండలో నీరు నింపుకొని దాహం తీర్చుకునేవారు పూర్వకాలంలో తాబేటికుండలకు గోనే సంచులు కట్టుకుని కడుపుకొని నిల్వ ఉంచిన తర్వాత ఆ నీటితో దాహం తీర్చుకుని సేదతీరేవాడు ప్రస్తుత కాలంలో నగరాలు పట్టణ ప్రాంతం అభివృద్ధి చెందిన గ్రామాలలో కొంతకాలం ఎర్ర కొండలు కొనుగోలు చేసి ఆ కుండలో నీరు పోసుకుని నిల్వ ఉంచిన తర్వాత ఆ చల్లటి నీటితో దాహం తీర్చుకునేవారు అభివృద్ధి చెందుతున్న కొద్ది ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ఫ్రిజ్లు అందుబాటులోకి వచ్చాయి ధనికులు ఎగువ మధ్యతరగతి ప్రజలు కూడా ఫ్రిజ్లు వైపు మొగ్గు చూపుతున్నారు ఆ ఫ్రిజ్లు విద్యుత్తుతో పనిచేయటం వలన చల్లదనం వచ్చిన ఆ నీటిని తాగటం వలన దాహం తేరే పరిస్థితి కానరావడం లేదు పూర్వకాలం నుండి వాడికి లో ఉన్న నీటి కుండలో నిలువ ఉంచిన త్రాగునీరు ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమైనదని పెద్దలు చెబుతూ ఉంటారు ప్రస్తుతం వేసవి ప్రారంభం కావడంతో దేవరపల్లి పట్టణ ప్రాంతాలలో ఎర్ర కుండలు మార్కెట్లోకి వస్తున్నాయి పేద ప్రజలు ఎర్ర కుండలు గురించి తెలిసినవారు ధనికులు కూడా ఎర్ర కుండలను కొనుగోలు చేస్తున్నారు కృష్ణా జిల్లా నుండి సంచార వ్యాపారస్తులు దేవరపల్లి పరిసర ప్రాంతాలలో ఎర్ర కుండలను అమ్మకానికి పెడుతున్నారు కృష్ణాజిల్లా వీరవల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ దం లుపతులు దేవరపల్లి మార్కెట్లో ఎర్ర కుండలు అమ్మకానికి దేవరపల్లి మార్కెట్ కు తీసుకొని వస్తున్నారు కుండలు సైజును బట్టి రేట్లు 350 నుండి 250 150 రూపాయలకు అమ్ముతున్నట్లు తెలిపారు

నిన్ను నమ్మం బాబు..

విశాలాంధ్ర-నల్లజర్ల : మండలం గోపాలపురం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న మద్దిపాటి వెంకటరాజు వర్గీయులు కార్యకర్తలు, డిజే బాక్స్ తోటి నల్లజర్ల పరిసర ప్రాంతాలన్నీ కూడా కల్య తిరుగుతూ టిడిపి అభ్యర్థి అయినా మద్దిపాటి వెంకటరాజుని గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తాం అని ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారు బాబు వస్తే జాబు అన్నారు. బాబు వచ్చాడు కానీ ఏ ఒక్కరికి ఇది ఉద్యోగం లేదని ఎంత చదువుకున్న వాళ్ళకి కుటుంబంలో ఎంతమంది ఉన్నా నిరుద్యోగ భృతి 2000 ఇస్తానన్నాడు ఉద్యోగాలు ఇస్తానన్నాడు పోలవరం పూర్తి చేస్తానన్నాడు 2018 లోనే పోలవరం ప్రాజెక్టుని పూర్తిచేస్తే అర్థం అని చెప్పాడు అధికారంలోకి వచ్చాడు గాని ఏ ఒక్కటి కూడా చేసిన పని కనిపించక ప్రజలు వి ఇసుకపోతున్నారు మళ్ళీ అధికార దాహం కోసం చంద్రబాబు ఏం మాట్లాడుతున్నాడు ఆయనకే తెలియట్లేదని ప్రజలు మండిపడుతున్నారు ఇప్పుడు ప్రాజెక్టులు పూర్తి చేస్తానంటున్నాడు ప్రాజెక్టులు కడతానంటున్నాడు రాయలసీమ అని ప్రశ్నిస్తే శ్యామలం చేస్తానంటున్నాడు ఆనాడు ఏమయింది 14 సంవత్సరాల సీఎంగా చేసావు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే నువ్వు ఏమి సాధించావు అనే ప్రజలు మండి పడుతున్నారు జగన్ పరిపాలన చూసి వార్చలేక పోతున్నావా బాబు అని ప్రజలు నిలదీస్తూ ఉన్నారు. ఈరోజు మరల అధికారంలో దాహంతోటి ప్రజల ముందుకొచ్చి పొలికేకలు పెడతా ఉన్నావు. ఏం మాట్లాడుతున్నావ్ మళ్ళీ నీకు అర్థం కావట్లేదు బాబు అప్పుడే బిజెపితో పొత్తు అంటావ్ అప్పుడే బిజెపికి ఓటు వేయడం అవసరమా అని అంటావు ఇటు చూస్తే జనసేన ని తొక్కేయలేని చూస్తా ఉన్నావు నీ దాహం ఏంటి బాబు అని ప్రజలు నిలదీస్తా ఉన్నారు ఈరోజు ఒకవేళ నువ్వు అధికారంలోకి వచ్చిన ఏమి చేస్తావో రాష్ట్రాన్ని అని ప్రజలు ప్రశ్నిస్తూ ఉన్నారు నిలదీస్తున్నారు ఆనాడు అలానే అధికారంలోకి వచ్చావు నువ్వు చేసింది ఏమీ లేదు దోచుకున్నావు దాచుకున్నావు ఎన్ని చోట్ల లేవు నీకు సింగపూర్ లో లేవా హైదరాబాదులో లేవా ఇతర స్టేట్స్ లో లేవా అనే పదం ని వదిలేస్తా ఉన్నారు ఇవాళ ప్రజల ముందుకు వచ్చి మరల ఏదో చేస్తానని ప్రజలు మపి పెట్టాలని ప్రజల ముందు ముసలి కన్నీరు కారుస్తూ ఉన్నారు కనుక నిన్ను నమ్మం బాబు అనే ప్రజలు గొంతెత్తి గళం విప్పి చెప్తున్నారు ఒక్క జగన్ ఓడించలేక అంత మందితో నీకు కొద్దిగా అవసరమా అని ప్రజలు మండిపడుతున్నారు జనసేనకి ఎన్ని సీట్లు ఇస్తానని ఎన్ని సీట్లు ఇచ్చావు ఒకసారి ఆలోచించు చంద్రబాబు నీ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరు నీ టిడిపిలో ఇవాళ్ళకే సరైన భక్తులు లేక నిందలు చేసుకుంటూ ఒకరి మీద ఒకరు దెబ్బలాడుకుంటూ తిరుగుతున్నారయ్యా ఆలోచించు చంద్రబాబు అని ప ప్రజలు మండిపడుతున్నారు మా గుర్తు బాబోయ్ మాకొద్దు ఈ చంద్రబాబు పాలన ఏమైనా బాబు నీ సొండ్లు అని ప్రజలు నిరుత్సాహ స్థితిలోకి వెళ్లిపోయారు చిదరించుకుంటున్నారు